The messengers of Yama went back to their master and reported what all happened and enquired whether Ajāmila was really free from sins and can it happen by simply chanting Nārāyana's names. Yama replied, "Lord Nārāyana is not only my master, but the master of all other celestial persons like Dikpālas, Adityās, Viswedēvas, Vasus, Maruts, Rudrās and Yōgamāya. never approach such pious souls who are chanting the names of Sri Hari, as they are always protected by Him. Bring to me for punishment only such fellows who never chanted the holy names of Vishnu. I pray to Bhagavan Nārāyana to pardon the offece committed by you for you tried to punish a person like Ajāmila who could chant Lord Hari's names at his death and become a Bhāgavata."

(On his part, Ajāmila heard and saw what all happened, got wexed with his wretched past, renounced everything, went to Haridwar, meditated on Lord Nārāyana, left his material body, assumed a divine body and went to Vaikuntha in a golden aerial car escorted by the attendants of Vishnu to the abode of Lord NARAYANA.)

****************************************************************************************

Dr. Venkat N. Kanumalla is a nuclear physicist in a reputed company. He performs religious rites at Hindu Temple, Bowne Street, Flushing, NY regularly. He is interested in conducting workshops on religious matters for children and adults. If any one is interested, please contact him at (718) 961-0710 or Dr. Raghunathan (201) 463-0876.

YOUR COMMENTS AND SUGGESTIONS ON THESE ARTICLES ARE VERY MUCH APPRECIATED.

(Contd. from last week)

## TAX FREE INCOME

* Dama Venkaiah, Flushing, NY

The table below gives the information if the insured takes out dividends yearly. Column 1 Annual Dividend, Column 3 Annual Growth, Column 5 Guaranteed Insurance. If, however, dividends are left withthe company to purchase paid up additions the account will be as in the side table:

| YEAR | CASH VALUE | INSURANCE |
|---|---|---|
| 5 | 71519 | 120485 |
| 10 | 105593 | 155354 |
| 15 | 152022 | 199504 |
| 20 | 214069 | 250268 |

$94,018 SINGLE PREMIUM LIFE PLAN FOR DR. X: AGE 66 MALE: SINGLE PREMIUM $50,000.05

-----------------------------DIVIDENDS USED TO REDUCE PREMIUMS-----------------------------

| End of Year | 1 Dividend | 2 Annual Payment | 3 Account Value Incr. | 4 Payment less Avg. Incr.* | 5 Guar. Cash Value | 6 Account Value* | 7 Total Payments* |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2579 | 47420 | 51385 | 3965CR | 49090 | 51385 | 47420 |
| 2 | 2656 | 2657CR | 1495 | 4152CR | 50630 | 52881 | 44763 |
| 3 | 2728 | 2728CR | 1508 | 4236CR | 52186 | 54390 | 42035 |
| 4 | 2797 | 2797CR | 1520 | 4317CR | 53761 | 55910 | 39238 |
| 5 | 2865 | 2866CR | 1528 | 4394CR | 55348 | 57439 | 36372 |
| 6 | 2936 | 2936CR | 1530 | 4466CR | 56942 | 58969 | 33436 |
| 7 | 3009 | 3010CR | 1523 | 4533CR | 58535 | 60493 | 30426 |
| 8 | 3084 | 3085CR | 1507 | 4592CR | 60116 | 62000 | 27342 |
| 9 | 3156 | 3156CR | 1484 | 4640CR | 61679 | 63484 | 24186 |
| 10 | 3219 | 3219CR | 1461 | 4680CR | 63224 | 64945 | 20966 |
| @81 | 3282 | 3282CR | 1478 | 4760CR | 71024 | 72191 | 4514 |
| @82 | 3258 | 3259CR | 1511 | 4770CR | 72694 | 73703 | 1255 |
| @83 | 3234 | 3234CR | 1553 | 4787CR | 74432 | 75256 | 1979CR |
| @84 | 3206 | 3207CR | 1611 | 4818CR | 76262 | 76868 | 5186CR |
| @85 | 3173 | 3173CR | 1701 | 4874CR | 78232 | 78569 | 8359CR |
| @86 | 3131 | 3132CR | 1849 | 4981CR | 80419 | 80419 | 11491CR |


Annual Income* @81 - 10136, @84 - 11757, @86 - 12731 Based on current (10/01/86) installment refund rates and may change

UNDERWRITING AMOUNT IS $44,941

*Dividends assume no loans; Loans will reduce dividends. Illustrated dividends (1987 scale) reflect claim, expense and investment experience and are not estimates or guarantees of future results. They may be larger or smaller than those illustrated. This illustration does not reflect that money is paid and received at different times. 8% loan provision.

*** Tax & Pension consultant

మ్యాజెస్టీ తెలుగు కళాసమితి ఆధ్వర్యాన ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక నిర్వహించిన పోటీలో రు.50 గెలుచుకున్న కార్టూను




**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

$$$$$ SPECIAL SALES $$$$$

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway - Take left at the exit. Then Sharp left - Right at next light.

# సుందరకాండము

## — ఉషశ్రీ.

(గత సంచిక తరువాయి)

### మండోదరి

ఏనుగు దంతాలతో పదహారు వన్నెల మేలిమి బంగారు కాంతితో స్ఫటిక వైడూర్య రత్నా లలంకరించిన హంసతూలికా తల్పం. ఒకవైపు ధవళ చంద్ర కాంతితో తెల్లని గొడుగు, మరొక వంక బాల సూర్య ప్రభ లీనే అశోక పుష్పాలంకృతమైన ఆసనం. దాని మీద అజిన చర్మం, మూలలనుండి అగరు సుగంధ ధూపాలు, తెల్లని వింజామరలతో సొగసుక త్తెలు.

ఆ శయ్యమీద లతా తరు శోభితమైన మందరగిరి సన్నిభ దేహంతో, మేఘకాంతు లీనే మహావీరుడు శయనించి ఉన్నాడు.

పరిశీలనగా చూశాడు హనుమంతుడు.

ఆజానుబాహువులు, ఆ భుజాలకు తాకుతూ వెలుగు లీనే కర్ణకుండలాలు. తళతళలాడుతూ గాలికి ఊగుతున్న చీనాంబరాలు. శరీరమంతా మంచి గంధపు పూత. సంధ్యాకాలపు సూర్యకిరణాలతో ఎరుపెక్కిన అంచుల మధ్య మేఘంలా వున్నాడు.

వారుణీ పాన వివశుడై, మదవతీ గాఢ పరీరంభ సుఖానుభవ చిహ్నాలతో విశ్రాంతి తీసుకుంటున్నట్లు కన్పించాడు.

హనుమంతుడు కొంచెం దగ్గరగా వెళ్ళి పరిశీలించి చూశాడు. ఆ వీరుని ముక్కుపుటాలనుండి సాగుతున్న ఉచ్ఛ్వాస నిశ్వాసలు కోడెత్రాచు బుస కొడుతున్నట్లున్నాయి. ఆ మహాకాయాన్ని చూసి కొంచెం జంకి వెనుకడుగు వేశాడు. వీడే రావణుడై వుంటాడు. ప్రస్రవణగిరి మీద మత్తేభంలా ఉన్నాడు వీడు ఈ హంసతూలికా తల్పంమీద. ఈ బాహువులు ఇంద్రధనుస్సును తలపిస్తున్నాయి. వజ్రాయుధ ఆఘాతాలతో బొప్పికట్టి ఐరావతపు దంతపు పోట్లు, విష్ణుచక్రపు రాపిడిలు వాటి మీద కనిపిస్తున్నాయి. బలిసిన కణుపులతో లక్షణ లక్షితములై అలరారే గోళ్ళతో ఉన్న పొడవాటి వ్రేళ్ళు నిండిన ఆ బాహువులు అయిదు పడగల త్రాచుల్లా ఉన్నాయి. తీవ్ర క్రోధంతో మందరగిరిమీద నిద్రిస్తున్న మహాసర్పాల వలె ఉన్నాయి.

పొగడల, సురపొన్నల సుగంధంతోపాటు మధుర మదిరాగంధమున్నూ వెలువడుతున్నది రావణుని నిశ్వాస వాయువులలో. చిత్ర విచిత్ర కాంతుల మణులతో కిరీటం, రత్నశోభతో కుండలాలు, రత్న, చందన అలంకృతమైన విశాల వక్షస్థలం నిండా మణిహారాలు, పసుపు రంగు ధోవతి, తెల్లని ఉత్తరీయం.

గంగానది ఒడ్డున విశ్రమిస్తున్న ఏనుగులా ఉన్నాడు.

మినుములు పోగుపోసి నట్లున్నాడు.

మాషరాశి ప్రతీకాశం
నిశ్శ్వసంతం భుజంగవత్
గాంగే మహతి తోయాంతే
ప్రసుప్త మివ కుంజరమ్॥

నలువంకలా వెలుగుతున్న దీపాల మధ్య ఆ మహాకాయం మెరుపులు చుట్టుముట్టిన మేఘంలా కనిపిస్తోంది. పూర్ణచంద్ర వదనలు, పుష్పమాలాలంకృతలు, నాట్య సంగీత కళా కుశలులు అయిన రావణప్రియ కాంతలు కొందరు పాదాల దగ్గిర, కొందరు భుజసీమకు సమీపాన, మరికొందరు కటిప్రాంతం దగ్గర అలసిపోయి నిద్రిస్తున్నారు.

ఆ రమణీమణులతో ఆ ప్రాంతం తారాశోభితమైన గగనంలా వుంది.

ఒకతె నాట్య భంగిమలో నిద్రిస్తోంది.

నదీతరంగాల తాకిడిలో నావ చాటుకు చేరిన కమలం వలె ఒక పద్మాక్షి వీణను కౌగిలించుకుని పడుకుంది.

పసిపాపను చంక నుంచుకున్నట్టు ప్రక్కనున్న మృదంగాన్నే పట్టుకొని నిద్రపోతోం దొక మదవతి.

చిరకాలానికి తిరిగి వచ్చిన హృదయేశ్వరుని గాఢంగా ఆలింగనం చేసుకున్నట్లు భేరీవాద్యం చుట్టూ కాళ్ళూ చేతులూ పెనవైచుకొని పడుకుంది ఓ మదిరాక్షి.

ఏకాంతంలో ప్రియుణ్ణి బాహుబంధంలో బిగింపుకు ఆనందిస్తున్నట్టు తన చేతిలోని వేణువునే గుండెకు హత్తుకుని పరవశిస్తున్నది ఒక సుందరీమణి. మద్దెలనానుకుని ఒకతె, భుజాల మధ్య మృదంగాన్ని దించుకుని ఇంకొకతె, వీరికి కొంచెం ఎడంగా భేరీవాద్య ఆలింగనంలో ఉన్న సుందరీమణి వయసు వచ్చిన కొడుకుని దగ్గరగా తీసుకున్నట్టుంది.

పాన వివశత్వంలో ప్రక్కనున్న కుండ పగుల కొట్టగా ఆ నీటితో తడిసిన యవ్వనాంగి, వసంతవేళ వాడకుండా నీటముంచిన పుష్పహారంలా వుంది. సువర్ణ కలశాల వంటి వక్షోజాలను రెండు చేతుల మధ్య బిగింపుకుని నిద్రిస్తోంది ఒక ప్రౌఢ.

సువిశాల జఘన శోభతో అలరారే ఒక సుందరిని మరొక చంద్రవదన కౌగలింపుకుని పరవశిస్తోంది. కామోన్మత్తలయిన కామినీ జనం ఉత్తుంగ కుచాలతో ప్రియులను కుమ్ముతున్నట్టు భేరీ వాద్యాల మీద దొర్లుతున్నారు.

ఇందరు సుందరీమణులమధ్య అందరి సౌందర్యాన్నీ తలదన్నుతూ మణి రత్న ముక్తాహారాలతో సువర్ణ తను కాంతితో అంతఃపురానికే అలంకారంగా వున్న రమణీమణిని చూసి — నా జన్మ చరితార్థమయింది. జానకీ దేవిని చూశాను. అనుకున్న క్షణంలో తోక పైకెత్తి నేలమీద కొట్టి, ఆ తోకను ముద్దుపెట్టుకుని నేలమీద దూకుతూ గంతులు వేస్తూ స్తంభం మీద నుంచి స్తంభం మీదకు దూకుతూ సంతోషిస్తూ కపి ప్రకృతిని ప్రదర్శించాడు.

అస్ఫోటయామాస చుచుంబ పుచ్ఛం
స్తంభా న రోహన్ నిపపాత భూమౌ
ననంద చిక్రీడ జగౌ జగామ
నిదర్శయన్ స్వాం ప్రకృతిం కపీనాం॥

మరుక్షణంలో హనుమంతుని బుద్ధి పనిచేసింది.

తన తెలివి తక్కువ తనానికి నిందించుకుంటూ — ఎంత పొరపడ్డాను. రామ వియోగంలో వున్న సీతాదేవి అన్నపానాలు ముట్టదు. అలంకారాలు దరిచేర నివ్వదు. హంస తూలికా తల్పాలు అధిరోహించదు. దేవేంద్రుడయినా సరే ఎదుటపడితే వాని వయిపు కన్నెత్తి చూడదు. ముల్లోకాలలో రామచంద్రునివంటి ఉదాత్త పురుషుడు ఎవడుంటాడు? అంతటి మహనీయుని భార్య పరపురుషుని వైపు కన్నెత్తి చూస్తుందా? అని విచారిస్తూ అంతఃపురం విడిచి ముందుకు సాగాడు.

### పానశాల

సాగి సాగి ఒక గదిలో ప్రవేశించాడు.

ఆ విశాలమైన మందిరంలో ఎందరో అందగత్తెలు


Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



FOR SPECIALIZED & PERSONAL CARE

FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399

ఆటలాడి, పాటలు పాడి, తెగత్రాగి, నాట్యంచేసి అలసిన ఆ మగువలు కొందరు నేలమీదనే పడి వున్నారు. కొందరు పీటల మీద, కొందరు మద్దెలల మీద నిద్రిస్తున్నారు. సంయోగ సుఖంలో అలసి మైమరచి నిద్రించేవారు కొందరు. ఇందరు స్త్రీల నడుమ రావణుడు గోగణ మధ్యంలో వృషభరాజులా ఉన్నాడు. ఆడ ఏనుగుల మందలో గజరాజులా వున్నాడు. పానశాల ప్రక్కకు చూసాడు హనుమంతుడు.

దున్నపోతుల, అడవి పందుల, లేడికూనల మాంసాలు పోగులు పోగులుగా వున్నాయి. వెండి పాత్రలలో, బంగారు గిన్నెలలో తినలేక విడిచిపెట్టిన నెమళ్ళ, కోడిపెట్టల మాంసపు ముద్ద లున్నాయి. సగం సగం కొరికి పారేసిన చేపలు, మేకలు, చకోరాలు.

షడ్రసోపేతమయిన వంటకాలు, నోరూరించే ఫలాలు, సువాసనల పూలగుత్తులు, బంగారు కమండలాల నిండా రక రకాల మద్యాలు, మణులు పొదిగిన వెండి చెంబులు, సువర్ణపాత్రలు.

కొన్ని పాత్రలలో సగం త్రాగిన మద్యం.

కొన్ని పూర్తిగా ఆరగింపగా శూన్యమైనవి.

మరికొన్నింటిని ఇంకా ఎవరూ ముట్టలేదు.

త్రాగిన మైకంలో తన్ని పారవయిచిన మద్యపాత్రలు, విసరిన కమండలాలు, వాటికి కొంచం దూరంగా ఒడికిన దుంపల గుంపులు, దొరముగ్గిన పళ్ళు, పూలమాలలు. మరొక్కసారి వెనుదిరిగాడు హనుమంతుడు. అక్కడి నారీ జనంలో కొందరు ఒకరి చీరలు ఒకరు చుట్టబెట్టుకు పడుకున్నారు. కొందరి శరీరాలపై బట్టలే లేవు. ప్రక్కవారినే కౌగలించుకుని పడుకున్నారు వారు.

కొందరి శరీరాలు నీలమణులు.

కొందరు నలుపు

కొందరు సువర్ణకాంతి ద్యుతియుతలు.

చూశాడు వారందరినీ. జానకీదేవి కనిపించలేదు. అర్ధ నగ్నంగా, పూర్ణ నగ్నంగా వున్న ఆ సుందరీ జనాన్ని చూసిన హనుమంతుని మనస్సు పశ్చాత్తప్తమయింది.

పరస్త్రీ దర్శనమే మహాపాతక హేతువు కాగా ఈ దశలో ఆచ్ఛాదనా రహితులై వున్న ఇందరిని చూడడం ఎంత పాపం! అని క్షణం ఆలోచించి, ఈ దశలో వున్న ఇందరిని చూచినా నా మనస్సు ఏ వికారానికీ లోను కాలేదు. మనస్సు సడలనంతసేపు ఏ పాపమూ మనల నంటదు అనుకున్నాడు.

జానకీదేవి స్త్రీలమధ్య కాక అడవిలో లేళ్ళ గుంపుల మధ్య వుంటుందా? ఇక్కడ అందరూ దేవ దానవ గంధర్వ నాగకన్యలే వున్నారు అని నిశ్చయించుకొని పానశాల విడిచి ఆ రావణ భవనంలోని లతాగృహాలూ, విశాసౌధాలూ అన్వేషించాడు.

జానకీదేవి కనిపించలేదు.

ఈ దుర్బుద్ధి అయిన రావణుని చేతులలో హింస పడడం యిష్టంలేక ఆ యిల్లాలు ప్రాణాలు వదిలిందేమో! ఈ క్రూర రాక్షస వికృతాకారాలు చూడడంతో ఆవిడ గుండె ఆగిందేమో!

## ఆలోచన

ఇప్పుడేం చేయాలి?

ఈ లంకలో బెత్తెడు నేల మిగలకుండా చూశాను. జానకీదేవి లేదు. తిరిగి కిష్కింధకు పోవాలి, సుగ్రీవుని దర్శించాలి. ఆ కపి ప్రవరుడు దండనీతిలో తీక్షణత సడలని వాడు. ఆయన పెట్టిన గడువు దాటింది. సీతాదేవి కనిపించలేదు. తిరిగి వెడుతూనే సముద్ర తీరంలో నాకోసం ఎదురుచూచే వానర యోధులకు ఏం చెప్పను?

ఆశగా నా ముఖం చూచే అంగద, జాంబవంతులకు నా ముఖ మెలా చూపించను? నా దీన వదనాన్ని చూస్తూనే వాళ్ళందరూ ప్రాయోపవేశం చేస్తారు—

అని కొంచెంసేపు విచారించి అంతలో వివేకం తెచ్చుకుని—

ఛీ! శోకం అనర్థాలకు మూలకారణం. దీన్ని దూరంగా వుంచి సంతోషంతో కార్యరంగంలోకి ప్రవేశించాలి. మరోసారి ఈ వనాలూ, భవనాలూ వెదుకుతాను.

తిరిగాడు తిరిగాడు జానకీదేవి జాడ లేదు.

మళ్ళీ విచారం ఆవహించింది.

ఇందరు వానరుల శ్రమకు ఫలిత మేమిటి?

ఈ లంకలో అంగుళ మాత్రం కూడా విడిచిపెట్టకుండా తిరిగి చూశానే! జానకీదేవి రావణుని వరిస్తుందా! అసంభవం.

మోసగించి అపహరించుకు వస్తూ రావణుడు రామబాణ భీతితో సీతాదేవిని సముద్రంలో విడిచిపెట్టాడా! లేక ఆవిడే పెనుగులాడి రావణుని పట్టు విడిపించుకొని సముద్రంలో పడిపోయి వుంటుందా! శీల రక్షణ దీక్షలో కన్నెత్తి చూడని సీతాదేవిపై కోపించి రావణుడు తిని వుంటాడా! రాక్షస స్త్రీలు ఆరగించి వుంటారా! రామనామ జపంతో ఆవిడే ఆత్మత్యాగం చేసిందా! ఇవేవీ కాకపోతే రావణుని అంతఃపురంలో ఎక్కడో ఒకచోట ఆ యిల్లాలు పంజరంలో చిలుకలా రామనామం జపిస్తూ వుండదా?

ఇప్పుడు తిరిగివెళ్ళి రామభద్రుడికి ఏం చెప్పాలి?

ఏం చెప్పినా ముప్పే! సీతాదేవిని చూడకుండా వెళ్ళి ఏం సాధించానని చెప్పను? జానకీదేవి కనబడ లేదు అని వినగానే వియోగదుఃఖభారంలో వున్న రామభద్రుడు ప్రాణాలు వదులుతాడు. ఉత్తర క్షణంలో లక్ష్మణస్వామి మిగలడు. ఈ వార్త అయోధ్యనగరం చేరుతుంది. భరత శత్రుఘ్నులు ప్రాణత్యాగం చేస్తారు.

కౌసల్య, సుమిత్ర, కైకేయి, వారి బంధుపరివారం అందరూ ఆత్మాహుతి చేసుకుంటారు.

ఇక్కడ కిష్కింధలో సుగ్రీవుడు ప్రాణస్నేహితుని మరణాన్ని చూస్తూ బ్రతక గలుగుతాడా! ఆయనతోనే ఆయన భార్య రుమ కూడా వెళ్ళిపోతుంది. అక్కడితో ఆగదు. తార, అంగదుడు దేహయాత్ర చాలిస్తారు.

ఈ దుఃఖాన్ని భరించలేక మా వానర వీరులందరూ బండరాళ్ళపై తలలు బ్రద్దలు కొట్టుకుంటారు. విషం మింగుతారు. అగ్నిగుండాలు వ్రేల్చి దానిలో దూకుతారు. ఉరి పోసుకుంటారు. ఉపవాసాలుచేసి చస్తారు. జానకిదేవిని చూడకుండా నేను తిరిగి వెడితే అయోధ్యలో ఇక్ష్వాకు వంశం ఉండదు.

కిష్కింధలో వానర జాతి మిగలదు.

ఇందరు నాశనం కాకుండా వుండాలంటే ఒక్కటే మార్గం. నేను తిరిగి వెళ్ళకుండా యిక్కడే వానప్రస్థ జీవితం సాగించాలి లేదా చితి పేర్చుకుని అందులో దూకాలి లేదా ఏ చెట్టుమీదనో ఉపవాస దీక్షతో కూర్చుంటే కుక్కలూ, కాకులూ నన్ను పీక్కుని తింటాయి. ఈ నిర్యాణ మార్గం ఉత్తమమైనది.

అని విచారించి విచారించి మరణం చాలా అనర్థ హేతువు. బ్రతికి వుంటే ఎప్పటికయినా సుఖాలు పొందవచ్చు. శ్రేయోమార్గం దొరకవచ్చు. ఇప్పుడొక పని చేస్తాను. ఈ రావణాసురుని నరికి పారేస్తాను. బలి పశువులా వీడి మెడకు తాడు బిగించి బంధించి రాముని పాదాలమీద వాలుస్తాను.

అది కాదు. ఇంద్రియ నిగ్రహంతో, ఆహార నియమంతో ఈ చుట్టుప్రక్కల ఏ కొండమీదనో ఓ చెట్టు నీడను జీవితం గడుపుతాను. అలా చేస్తే కిష్కింధలో, అయోధ్యలో అందరూ నా రాకకోసం ఎదురుచూస్తూ జీవించి వుంటారు. అనుకుని భవనం వెలుపలి ప్రాకారం మీదికి వచ్చి ఎదురుగా దృష్టి


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

సారించాడు.

అశోక వనం కనిపించింది.

ఇంతవరకూ మనం ఈ వనంలోకి వెళ్ళినట్లు లేదే? అనుకుని ఒక్కసారి ఆదిత్య, వసు, రుద్ర, అశ్వనీ దేవతలకు నమస్కరించి—

తపో దీక్షలో వున్నవారికి ఫలసిద్ధివలె రామ చంద్రునికి సీతాదేవి లభించి తీరాలి. అని చేతులు జోడించి రామలక్ష్మణులకు, జానకీదేవికి, రుద్ర, ఇంద్ర, వాయు, యమధర్మరాజులకూ నమస్కారం చేసి, సూర్య చంద్రులకు ప్రణామాలు పలికి, సుగ్రీవునికి మనసా నమస్కరించి అశోకవనం వైపు సాగుతూ—

రాక్షస రక్షణలో రావణ ప్రీతికై ఈ వనం చాలా అందంగా తీర్చి వుంటారు. వాయువు కూడా అతి మెల్లగా ఇక్కడ కదులుతున్నాడు.

ఈ కార్యనిర్వహణలో నాకు దేవగణాలూ, మహర్షులూ సహాయపడాలి. చతుర్ముఖ ప్రజాపతి, అగ్నిహోత్రుడు, వాయుదేవుడు, వజ్రపాణి, వరుణుడు, ప్రభాకరుడు, చంద్రుడు, ఫాలలోచనుడైన పరమ శివుడు, అశ్వనీ దేవతలు, పంచభూతాలు, భూత నాథులు వీరందరూ నా ప్రయత్న సిద్ధికి సహకరించాలి.

జానకీదేవి పద్మదిన పూర్ణచంద్ర వదనంతో నాకు సాక్షాత్కరించాలి. నీచుడూ, క్రూరుడూ అయిన రావణుడు అపహరించిన రామచంద్రుని ధర్మపత్నిని నేను దర్శించాలి.

అనుకుంటూ ఆ ప్రాకారం మీద నుంచి అశోకవనం వైపు సాగుతూంటే శరీరం పులకించింది. హృదయంలో తెలియని సంతోష తరంగాలు వెల్లువిరాయి.

సాగుతున్నాడు హనుమంతుడు జానకీ దర్శనకాంక్షతో.

నమోస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యై చ తస్మై జనకాత్మజాయై
నమోస్తు రుద్రేంద్ర యమానిలేభ్యో
నమోస్తు చంద్రార్క మరుద్గణేభ్యః॥

## హృదయ ఘోష

నా గుండెల్లో కదులుతూ,
నా కన్నుల్లో మెదులుతూ,
నన్ను వూహల్లో ముంచుతూ,
ఎన్నెన్నో ఆశల్ని పెంచుతూ,
ఆనంద శిఖరాల్ని ఎక్కించావు!
అనురాగ మకరందాల్ని కురిపించావు!!
ప్రేమ మాధుర్యం తెలిసి,
అది పొందాలని నిన్నడిగితే,
పిచ్చివాడ్ని చేశావు!
రెచ్చగొట్టి చూశావు!!
అందుకే; యిప్పుడు,
గిజగిజలాడుతోంది నా హృదయం!
గజిబిజిగా సాగుతోంది నా జీవితం!!

—"స్వప్న"

## స్వాగతం

కనిపించునపుడు కనిపించవు
అంతగా నీ అందాలు
కనిపించనపుడు నీ రూపం
మనోహరం అనుభవసారం
అందుకే ఓ గతమా!
నీ కెప్పుడూ స్వాగతమే

—బి. తారకేశ్వరరావు


WITH BEST COMPLIMENTS FROM

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

తెలుగు కళాసమితి (న్యూ జెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రూ 300 గెలుచుకున్న రచన

# నత్త బతుకే నయం

–గిడుగు రాజేశ్వరరావు

అప్పుడే పుట్టిన మేకపిల్లను చూస్తే నాకు సత్యమే గుర్తొస్తాడు.

నాగార్జున సాగర్‌లో కొన్ని ఏళ్ళు ప్రశాంతంగా గడిపిన సత్యాన్ని సిటీలో పడేసింది మా డిపార్ట్‌మెంట్. అద్దె ఇల్లు దొరక్క కాలుకాలిన పిల్లిలా తిరిగాడు.

రైసుమిల్లు వెనకాల వున్న కొన్ని వాటాలలో ఒక చిన్న వాటా అద్దెకు దొరికింది. ఆదివారం వస్తే ఆ అవకాశం వదులుకునే వాడు కాదు ఆ ఇంటి ఓనర్ బ్రహ్మానందం. తన నీడలో బ్రతికే అభాగ్యులంతా ఉమ్మడిగా ఉదయమే అతనికి దొరికిపోతారు. "ఈ కుళాయి కట్టలేదు. ఇక్కడ గోడకి మేకు కొట్టారు. వచ్చే నెల బాడుగ పెంచక తప్పదు" అంటూ అదరగొట్టేవాడు. అలాంటివాడు ఒక ఆదివారం సత్యాన్ని ప్రసన్నంగా పలకరించాడు.

"ఏమయ్యా సత్యం! సాగర్ నుంచి వచ్చిన వాళ్ళంతా సిటీలో ఇళ్ళో, మేడలో కట్టుకున్నారట. నువ్వు ఒక స్థలమైనా కొనుక్కున్నావా?" అని అడిగాడు. తల అడ్డంగా ఊపాడు సత్యం. భుజం మీద చెయ్యివేసి, వీధి చివరలో వున్న తన బావమరది భీమశంకరం ముందుకు మెల్లగా తీసుకుపోయి నిలబెట్టాడు బ్రహ్మానందం. సత్యం కోసమే ఎదురుచూస్తున్నట్టు కూర్చున్న భీమశంకరం "రావోయ్, రా" అన్నాడు.

టేబుల్‌మీద విశాలంగా పరచిన కాగితంమీద రంగురంగుల గీతలు చూపుతూ "మసీద్ బండ దగ్గర అరవై ఇళ్ళ స్థలాలు కారుచౌకగా అమ్ముతున్నారు. గజం రెండు రూపాయిలంటే నమ్ముతావో లేదో. మా బ్రహ్మానందం నాలుగు స్థలాలు తీసుకుంటూ నీ సంగతి చెబితే పిలిచాను. అటు రోడ్డు, ఇటు రోడ్డు. ఈ రెంటినీ కలుపుతూ వీథులు. సిటీ బస్సుకి దగ్గర" అన్నాడు కళ్ళలోకి చూస్తూ.

"ఒక్కరోజు వ్యవధి ఇస్తే ఆలోచిస్తాను. ఏమీ లేనివాణ్ణి" అన్నాడు సత్యం.

"అదుగో 30 నెంబరు నుండి 33 దాకా బ్రహ్మానందం జాగాలు. 34 నెంబరు నువ్వు తీసుకో. 35 నెంబరు ఒక ఆఫీసర్ చుట్టం అడిగితే కాదనలేక ఇచ్చేశాను" అని ఆశ రగిల్చాడు భీమశంకరం.

అప్పట్లో సత్యం నా దగ్గరకు వచ్చాడు. అతని ఆరాటం, అవస్థ అర్థం చేసుకున్నాను. ముగ్గురు పిల్లలు. సిటీలో ఇంకో పాతికేళ్ళ సర్వీసు సాగించక తప్పదు. రోజురోజూ పెరుగుతున్న అద్దె చెల్లించక తప్పదు. తీరా రిటైర్ అయితే తనదన్న గూడు లేక అవస్థపడాలి. "నీకు ఆఫీసులో లోన్ వచ్చే ఏర్పాటు చేస్తాను. చాలకపోతే ఒకటో, అరో నే సర్దుతాను. చిన్న ఇల్లు కట్టుకో. కాబూలీవాడి రేట్లకు ఎక్కడా అప్పు చేసే చెయ్యకు" అని ప్రోత్సహించి ధైర్యం చెప్పాను.


ఒక ఏడాదిలో సిమ్మెంటు రేకులతో ఒక వంట గదీ, వరండా వేసి, కాంక్రీట్ స్లాబ్‌తో చిన్న గది కట్టుకుని తన ఇల్లు అనిపించుకున్నాడు. "ఇంకో చిన్న గది అద్దెకు ఇచ్చేలా కట్టండి. తోడుగా ఎవరైనా వుంటారు" అంది భార్య. "ఇంకో గది అంటే మాటలా! మనం ప్రశాంతంగా బ్రతికితే చాలులే" అన్నాడు సత్యం నిక్కచ్చిగా.

ఐదారేళ్ళలో రెండు మూడు ఇళ్ళు మాత్రమే దూరంగా వెలిశాయి. మిగతా జాగాల వాళ్ళంతా బాగా రేటు పలికాక అమ్మదల్చినవాళ్ళే. బ్రహ్మానందం, అతని భార్యా కారులో తరుచూ వచ్చి "భేష్! ఇక్కడ హాయిగా, ప్రశాంతంగా వుందోయ్. సిటీలో గోల తట్టుకోలేకపోతున్నాం. మా ఇల్లు అమ్ముకొని ఇక్కడ చిన్న ఇల్లు కట్టుకుని వుండిపోవాలనిపిస్తోంది" అంటూ నిరాశగా వున్న సత్యాన్ని ఉత్సాహపరచి పోతారు. పోతూపోతూ "కాస్త మా జాగాలు నీవే అనుకుని చూసుకోవాలి, ఎవరూ పాకలు వెయ్యకుండా" అని హెచ్చరించి వెళ్ళిపోతారు.

భీమశంకరం కాగితం మీద చూపిన రోడ్లు ఏవీ వాస్తవానికి లేవు. అవి గుంటలూ, గోతులూ. వాటిని పూడ్చి రోడ్లు వేస్తే తప్ప ఎవ్వరికీ వాటి స్వరూపం బోధపడదు. వాటిని రోడ్లుగా చూపించి, పంచాయతీ వాళ్ళచేత ఒప్పించి, చదునైన జాగా ప్రతీ అంగుళం డబ్బుగా మార్చుకున్నాడు భీమశంకరం.

సంవత్సరానికోమారువచ్చి ఇంటిపన్ను వసూలు చేసి పోయే పంచాయతీవాళ్ళు ఒక మారు పన్ను హెచ్చింపు నోటీసు ఇచ్చారు. లబోదిబోమంటే ఒక వంద తగ్గించి, అలా దయచూపినందుకు ఒక వంద పారితోషికం వసూలు చేశాడు ఒక అధికారి. అదే రాత్రి ఇద్దరు దొంగలు పడి పెరటి తలుపు పగులగొట్టి ఇంట్లో అడుగుపెట్టి నిలువునా నీరు కారిపోయారు. నేలమీద చాప పరచుకుని, పిల్లల్ని పెట్టుకుని నిద్రిస్తున్న ఆలుమగలూ, అయ్యవారి నట్టిల్లులా వున్న ఆ కొంప చూసి, నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు. "నెలాఖరు. నా దగ్గర వున్నవి రూ. ఇరవై మాత్రమే" అని అందించిన సత్యాన్ని చూస్తూ రెండు నోట్లూ అక్కడే వదిలి వెళ్ళిపోయారు. పంచాయతీ ఆఫీసర్‌లో కనబడని రూ. మానవత్వం సత్యాన్ని కదిలించింది. రెండు చేతు

న్యూజెర్సీ తెలుగు కళాసమితి ఆధ్వర్యాన ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక నిర్వహించిన పోటీలో రు.50 గెలుచుకున్న కార్టూను




## రచయిత స్వపరిచయం

పర్లాకిమిడిలో పుట్టి, టెక్కలి, విజయనగరం, పర్లాకిమిడీలలో విద్యాభ్యాసం చేసి 1954లో మద్రాసులో ఆంధ్రా ఏ.జి. ఆఫీసులో ఉద్యోగంలో చేరాను. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏ.జి. ఆఫీసులో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాను. తీరిక ఉన్నప్పుడు కథలూ, కవితలూ, గేయాలు వ్రాయడం, పాతకాలపు హిందీ, తెలుగు పాటలు సేకరించడం, వినడం నాకు ఇష్టం.

నా కథ 'విష వలయాలు' వెలువడ్డాక ఈ మధ్యనే వివరంగా ఆంధ్రజ్యోతి వారపత్రిక (20-2-87)లో నన్ను తెలుగువారికి పరిచయం చేసుకున్నాను.


—గిడుగు రాజేశ్వరరావు

లతో నమస్కరించాడు.

ఉన్నట్టుండి ఆ ప్రాంతం అంతా చైతన్యంతో మేల్కొంది. రెండు మూడు నెలల్లో అది కార్పొరేషన్‌లో కలిసిపోతోందన్నారు.

చకచకా అక్కడ



స్థలాలు చేతులు మారాయి. ఎన్నో ఇళ్ళు రోజుల మీద లేచాయి. సత్యం పక్కనున్న 35 నెంబర్ ప్లాటులో ఒక షెడ్ పెద్దది లేచింది. అందులోంచి ఒక పొగగొట్టం సరిగ్గా సత్యం ఇంటివేపే గురి చూసి బిగించారు. అందులో చిన్న సైజ్ మందుల కంపెనీ ఏదో నడుస్తోంది. ఘాటైన వాసన సత్యాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. పంచాయతీకి మొరపెట్టుకున్న కాగితాలు ఏమైపోయాయో తెలియదు. అంతకన్నా పైకి పోలేని వాడు సత్యం. కోర్టులలో కూడా స్వైర విహారం చేయగలవాడు ఆ కంపెనీ యజమాని. ఇంక ఆదుకునేవాడు తన ఎడమవైపున నాల్గు స్థలాలు కొన్న బ్రహ్మానందమే అని వెళ్ళాడు సత్యం.

సత్యం మాటలు విని తేలికగా నవ్వుతూ "నా నాలుగు జాగాలూ వాడికే ఇమ్మని కాళ్ళా వేళ్ళా పడుతున్నాడు. పోనీ వాడితో ఎందుకు పేచీ. కాస్త ఎక్కువ రేటు ఇవ్వమని చెప్తాను. నీ ఇల్లు వాడికే ఇచ్చి, ప్రశాంతంగా ఇంకో చోట కట్టుకోరాదూ" అన్నాడు బ్రహ్మానందం. బరువుగా నడుస్తూ బయటకు వస్తున్న సత్యానికి అదే ఇంట్లో అడుగుపెడుతున్న భీమేశంకరం, అతనితో నవ్వుకుంటూ కలిసి వస్తున్న మందుల కంపెనీవాడూ ఎదురైనారు.

ఇది విన్నాక, గతంలో ఎక్కడో చదివిన రేచు కుక్కలు వేటాడే రీతి జ్ఞాపకం వచ్చింది. తన ప్రత్యర్థుల మూతికి ఒక సత్తెకాలపు కాపరిగా ఇన్నాళ్ళూ ఊడిగం చేసినట్టు సత్యానికి తెలియనే తెలియదు. ఆస్తి హక్కులను రాజ్యాంగం అందరికీ కల్పించినా దానిని అరచేతిలో పెట్టుకోగలవాళ్ళు కొందరే! సత్యం అందులో లేడు. ఇలా నేను ఆలోచిస్తున్నాను. నూతిలో నుండి వచ్చినట్లు వినిపించాయి— "నత్త బ్రతుకే నయం. దానిగూడు అదే తేలిగ్గా మోసుకు పోతుంది. స్థిరాస్థిబాధలేదు" అన్న సత్యం మాటలు. ●

# శృంగార తరంగిణి

ప్రాతర్నిద్రాతి యథాయథాత్మజా లలిత నిస్సహైరంగకైః|
జామాతరి ముదితమనాస్తథా తథా సాదరా శ్వశ్రూః||

(గోవర్ధన సప్తశతి)

రంగడు కొత్త పెళ్ళికొడుకు. పెళ్ళయి యింకా పది రోజులు కూడ దాటలేదు. రంగడిది పల్లెటూరు. అత్తగారిదేమో పట్టణం. 'కాదు—కూడదు' అని అత్తగారు మరీమరీ పిలిస్తే కాదనలేక పండుగకని అత్తగారింటికొచ్చాడు.

అదొక సాయంకాలం.

అక్కడ అత్తగారూ—మామగారూ—కుటుంబ సభ్యులు—అందరూ సంతోషంతో స్వాగతం పలికారతనికి. కాళ్ళకు నీళ్ళిచ్చారు. అడుగడుగున అడుగులకు మడుగులొత్తి ఎంతో ఆదరంతో—ఆనందంతో చూస్తున్నారు.

రాత్రి అయ్యింది. కొత్త దంపతుల కోసం ప్రత్యేకంగా ఒక పడక గదిని ఏర్పాటుచేశారు. గదిని అందంగా ఆకర్షణీయంగా అలంకరించారు. ఒక పెద్ద చాందిని మంచం. మంచంపై ఎత్తైన మెత్తటి పరుపు. తలవైపు కాళ్ళవైపు పొడవాటి దిండ్లు. మంచంపై కడ్డీలకు రకరకాల పూలమాలలు వ్రేలాడదీశారు. మంచంపై మల్లెలు పరిచారు. మంచం ప్రక్కన బల్లపై రకరకాల మధుర పదార్థాలు—అత్తరులు—అగరుపొగలు—వాటి సుబాళింపులు—ఓహ్! ఒక్కటేమిటి? అన్నివిధాల అందాలతో ఆ గది తన మొదటి రాత్రి శోభనపు గదిని గుర్తుచేస్తోంది. అయితే ఏం లాభం? రంగడికి అంతా కొత్తే. అంతా అనుభవం లేకపోవడమే.

ఆ రాత్రి ఎలాగో గడిచింది. చీకట్లోనే అత్త-మామలతోపాటు కొత్త దంపతులు కూడా నిద్ర లేచారు. ఏదో తల్లితో గుసగుసలాడుతూ పనిలో సాయం చేస్తోంది కూతురు. అల్లుడికి కొత్తచోటు. ఏం తోచడం లేదు. ఏదైనా బయటి పనుల్లో మామగారికి సాయం చేద్దామనుకున్నాడు. ఇంతలో—

"ఇదిగో పాలు!" అత్తగారి గొంతు నిర్లక్ష్యంగా వినిపించింది. ఆమె గొంతులాగే పాలు కూడా మరీ చప్పగా వున్నాయి. రెంటిలోనూ తీపిదనం లేదు. సరే! ఎలాగో తాగేశాడు.

"ఇక భోజనానికి రండి!"

ఈ పిలుపు కూడా అలాగే వుంది. పిలుపుకు తగ్గట్టు భోజన పదార్థాలన్నీ కూడా కారంగా—వేడిగా కరకరా వున్నాయి. అత్తగారి ఊరిలో సూరీడు కూడా వారిలాగే కొరకొరా కిరణాల్ని గుప్పించేస్తున్నాడు.

పలకరింపులో నిన్నటి తీపిదనం—మెత్తదనం వుండడం లేదు. ప్రవర్తన అంతా కారంగా, చేదుగా వుంది. రంగడికి తాను చేసిన తప్పేమిటో బోధపడడం లేదు. పాపం! మధ్యాహ్నమయ్యేసరికి ఎండతోపాటు గుండె మండిపోయింది కోపంతో. ఇంక ఒక్క క్షణం కూడా అక్కడుండలేక పోయాడు.

ఆ వూళ్ళోనే 'రాముడ'ని తన ప్రాణమిత్రుడొకడున్నాడు. అక్కడికి వెళ్ళాడు. జరిగింది చెప్పాడు.

## అత్త-అల్లుడు

అతడు విని ఓదార్చాడు. "నీదే తప్పు" అని నిక్కచ్చిగా చెప్పి—చెవిలో తారకమంత్రంలా ఏదో రహస్యం ఉపదేశించాడు. అంతే—

రంగడి మోటుతనం పోయింది—నాగరికత పుంజుకొంది.

అతడెంతో ఉత్సాహంతో యింటికి తిరిగి వచ్చాడు. సాయంత్రం అయ్యింది. సాయంత్రం రాత్రిగా మారింది. చుక్కలతోడి ఆకాశంలాగా—రంగడి మనస్సు కొత్తకొత్త ఊహలతో వేగంగా—ఆవేశంగా వుంది.

"నా తప్పేమీ లేదు!" అన్నట్లుగా పడకగది మాత్రం మళ్ళీ యథాతథంగా ముస్తాబయ్యింది. ఆ దంపతులకు ఆ రాత్రి గడిచింది—మెల్లమెల్లగా—చల్లచల్లగా.

తెల్లవారింది. ఏడయ్యింది. ఎనిమిదయ్యింది. రంగడపుడపుడే నిద్రలేచాడు.

కొత్త పెళ్ళికూతురింకా—అలసిన చేతులను ఆరేసుకొని—సొలసిన కాళ్ళను విసిరేసుకొని మత్తుగా, నలిగిన పూలతో—జారిన పైటతో—ముడివీడిన జడతో, నిద్రిస్తూనే వుంది. మధ్యమధ్యలో భారంగా కళ్ళెత్తి చూస్తోంది. ఆ కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. కూతురి ఎర్రటి కళ్ళను చూడగానే తల్లికళ్ళు చల్లబడ్డాయి.

అల్లుడికి పాలు పంపింది. మధురంగా వున్నాయి.
ఫలహారం పెట్టింది. రుచిగా వుంది.
"వేడినీళ్ళు తోడమంటారా?" అంది. ఎంతో ఆప్యాయంగా వుంది.
నిన్నటి మండుటెండ
ఈ వేళ పండు వెన్నెలగా మారింది.
కారణం తెలుసుకున్నాడు రంగడు. అందుకే తన్ను తాను సరిదిద్దుకున్నాడు.

నిన్న నలగని చీర ఈ వేళ నలిగిందని
నిన్న వాడని పూలు ఈవేళ వాడాయని
నిన్న వీడని కొప్పు ఈ వేళ వీడిందని
నిన్న ఊగని పాన్పు ఈ వేళ ఊగిందని
నిన్న ఊరిన ఆశలు ఈ వేళ తీరాయని—
అదీ అత్తగారి ఆనందం.
రంగడి అత్తేకాదు, ఏ అత్తైనా—ఉదయానే తన కూతురు ఎంతెంత అలసిసొలసి భారంగా—గాఢంగా నిద్రిస్తుందో అల్లుణ్ణి అంతంత గౌరవంగా ఆదరంగా చూస్తుందట. అదీ రహస్యం.

—మాడుగుల నాగఫణిశర్మ




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances or for new accounts read further and direct your inquiries to me. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

**ATTN: SELF-EMPLOYED**
If you have missed opening KEOGH plan for 1986, you still have time time till April 15 for deduction.
**ACT IMMEDIATEDLY!!!**

| ONE FUND PERFORMANCE | ACCOUNT B 12/31/85 thru 12/31/86 | 12/31/81 thru 12/31/86 |
|---|---|---|
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

K.V.Rao.



1. First run in 1906, France's Grand Prix is the oldest car race still run.
2. Worldwide, Mc Donald's sells about 145 BPS (burgers per second).
3. George Washington took oath of office twice -once in New York and once in Philadelphia.
4. Mrs Junko Tabei of Japan was the first woman to climb Mt Everest (1975).
5. Longest horse race ever run was 1200 miles in Portugal (Iberia country).
6. Irradium (Ir).
7. Minus 40$^{o}$.
8. Milk ! (not beer).
9. Helen Mody won women's singles in Olympics in 1924.
10. 25 years.
11. Red Cross sells them. Originally sales of the stamps were solicited for victims of tuberculosis, now it covers 'anybody in need'.
12. Mina !
13. Chicago has more police than NY; and Tokyo has more police than New York and Chicago combined !
14. Tatum O'Neil won an Oscar at age 10, for her role in "Paper Moon".
15. "007" stage in Pinewood Studios of England.
16. Walter Schirra, now a TV spokesman.
17. Visa ! The nearest rival American Express has less than half of the number of Visa cardholders, worldwide.
18. 1964, after the assasination of President Kennedy.
19. Vampires live only on blood, nothing else, either animal or human.
20. Chimpanzee !

Answer to last month's Question of the Month (P 8 of 5/87 issue)

Q : What is that that goes with 'in', 'out', and 'off' ?

A : The word "check"!

QUESTION OF THE MONTH (Answer in next month's issue)

Q : Name two CONTINENTS that are completely below the Equator.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

**It is the quality of service that makes the difference.**

- ◇ **Checking and Savings Accounts (at New York Branch)**
- ◇ **Certificates of Deposit including Euro dollar deposits**
- ◇ **Remittance Facilities**
- ◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

ప్రేత్నికగన్న, నాణ్యమైన
కాంచీపురప్పు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మా వద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS


143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

ONE STOP SHOPPING



FOR YOUR NEEDS

**LOW, LOW PRICES ON**

**110–220 Volts**

**Electrical &**

**Electronic Appliances**

అందమైన చీరలు
సరసమైన ధరలు

**Watches**
**Cameras**
**Vedeos • TV's**
**Luggages**
**Pens, etc.**

*Mail Orders Accepted.*

★ ★ **116 East 28TH Street** ★ ★

(Between Park & Lexington Avenues)

New York, NY 10016

**Tel: (212) 689–6182**

# Sam and Raj Appliance Discount Center

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES—UP TO 45% OFF

•

LARGE SELECTION OF SONY TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & COM CORDERS

•

CANON COPIER

•

OPEN 7 DAYS

(718) 651-6969

(718) 446-1004

WE CARRY ALL OF THESE ITEMS — PLUS MUCH MORE
SELECTIONS AT VERY COMPETITIVE SAVINGS!

## 37-08 74th ST., JACKSON HTS., QUEENS

NEW YORK 11372